సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com



గ్రూప్-2 మెయిన్స్ పేపర్-1 గ్రాండ్ టెస్ట్

బుధవారం 19 ఫిబ్రవరి 2025

పేజీలు 8



ఏపీపీఎస్సీ
గ్రూప్-2
మెయిన్స్

## గేమ్ ఛేంజర్‌గా ... నెగిటివ్ మార్క్..!

**TG Intermediate Model Papers ★ ECONOMICS**



కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



జాగ్రఫీ

సూర్య
బుధవారం | ఫిబ్రవరి 19 | 2025

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్

# గేమ్ ఛేంజర్‌గా...నెగిటివ్ మార్క్...!



**నెగిటివ్‌గా ఆలోచించేవారే నెగిటివ్ మార్కులను ఏదో ఒకటి రుద్ది వచ్చేస్తారని నానుడి. ఫలానా ప్రశ్నకు మనకు ఘంటాపథంగా జవాబు తెలియదు. అప్పుడేం చేస్తాం? వదిలేయాలి. బాధపడుతూ కూర్చోకూడదు. ఇంకా బాగా చదివి ఉండవలసింది. మనకు ఎగ్జాంలో మూడు తెలియని నెగిటివ్ ఆన్సర్‌లకు ఆన్సర్ చేస్తే మనం సంపాదించుకున్న మార్కులలో ఒకమార్కు మైనస్ అవుతుంది. వచ్చే మార్కులు రాకపోగా ఉన్నవి ఊడతాయి.**



నెగిటివ్ మార్కు ప్రధాన ఉద్దేశ్యం ఏంటంటే, బాగా చదివిన వారిని జాబ్‌కి పికప్ చేయడం. ఆషామాషీగా పరీక్షలు రాసే వారిని నిరోధించడం. ఒకవేళ నెగిటివ్ మార్కు లేకుంటే మనం లాటరీ వేసి పెట్టే వానిలో కొన్ని ఖచ్చితంగా రైటు అవుతాయి. అదే నెగిటివ్ అనుకోండి, సంపాదించుకున్నవి పోతాయి.

నేను ఈ ఆర్టికల్‌ని రాసేముందు ఒక ఉద్యోగార్థి నాకు ఫోన్ చేసి, సార్ మెయిన్స్‌లో పాసవ్వటానికి ఎన్ని మార్కులు రావాలి? అని అడిగారు. అసలు ఎన్ని మార్కులు రావాలన్నది పేపర్ ప్రామాణికతలను బట్టి ఉంటుంది. ముందు చెప్పలేం. కనీసం ఇన్ని మార్కులు రావాలి అని చెప్పాము అనుకోండి, తాను వచ్చిన వానిలో తెలిసినవి బాగానే ఆన్సర్ చేసి ఇక మిగిలినవి ఏదో ఒకటి రుద్ది వచ్చేస్తారు. ఈ పద్ధతి నెగిటివ్ మార్కు లేనపుడు పరవాలేదు.

మరి నెగిటివ్ మార్కు ఉన్నపుడు వర్కవుట్ కాదు కదా. మనం ఎగ్జామినర్‌కి బాకీ పడతాం. కనుక జవాబులు తెలిస్తే పెట్టండి. లేకపోతే గమ్మున వచ్చేయండి. మీకు కష్టమైనది అందరికీ కష్టమే. ఎందుకంటే మీరు బాగా చదివినారు కనుక.

నెగిటివ్ మార్కు పై ఎలా విజయం సాధించాలో సోషల్ మీడియాలో అనేక వీడియోలు కోడయి కోయి కోయి అంటూ కూస్తున్నాయి. కానీ ఈ ట్రిక్కులేవీ వర్కవుట్ కావు. క్వశ్చన్ పేపర్ సెట్ చేసేవారు మన ట్రిక్కులకి అందకుండా సెట్ చేస్తారు. ఎందుకంటే ఇది పోటీ పరీక్ష కదా. నెగిటివ్ మార్కు అనేది లేకపోతే మీరెన్ని రుద్ది వచ్చినా పరవాలేదు. రైటు అయితే అవుతాయి లేకపోతే లేదు. నెగిటివ్ మార్కు ఉన్నపుడు ఇది కుదరదు.

ఇదే గ్రూప్-2 ప్రిలిమ్స్ అపుడు పేపర్ టఫ్‌గా వచ్చిన సంగతి మనకు తెలిసిందే. బాగా చదువుకొని వెళ్ళినవారు జవాబులు బాగానే పెట్టారు. అప్పటి ప్రిలిమ్స్‌లో 150కి 50వరకు కరెక్టుగా పెట్టగలిగారు. ఈ మార్కులు ప్రిలిమ్స్ గట్టెక్కటానికి చాలవేమో అని భయపడి మిగిలిన వందలో చేతికొచ్చినన్ని రుద్ది వచ్చేసారు. మరిన్ని మార్కులు కలుస్తాయని. కానీ వచ్చిన 50 మార్కులను కూడా పోగొట్టుకొని కనీసంలో కనీసం ప్రిలిమ్స్‌కి క్వాలిఫై అవడం కష్టమయింది.. చూడండి.. అదే ఇంకొంతమందికి పేపర్‌లో ముప్పై మాత్రమే తెలుసు. అంతవరకే వాళ్ళు జవాబు పెట్టి వచ్చేసారు. వాళ్ళు అనూహ్యంగా ప్రిలిమ్స్‌కి క్వాలిఫై అయి ఇప్పుడు మెయిన్స్ రాయబోతున్నారు. ఇక్కడ సమస్య ఏమయింది? సోషల్ మీడియా ఎఫెక్ట్ వల్ల కటాఫ్ బాగా పెరుగుతుంది అన్న భ్రమ వల్ల దెబ్బ తిన్నారు.

**నెగిటివ్ మార్కు మేనేజమెంట్ :**

ఎ. ముందుగా మనకు వందశాతం ఖచ్చితంగా తెలియని ప్రశ్నల జోలికి వెళ్ళవద్దు. ఇతర ప్రశ్నలను పరిశీలించండి.

బి. సాధారణంగా ఒక ప్రశ్నకిచ్చిన జవాబులో మీకు 25 శాతం నుంచీ 30శాతం వరకు తెలిసినా నెగిటివ్ జోలికి కొన్ని సందర్భాలలో వెళ్ళవచ్చును.

సి. ప్రశ్నకు జవాబు సడన్‌గా మీకు తట్టకపోవచ్చు కాని తెలివిగా ఎలిమినేషన్ నమూనాలో ఆలోచించగలిగితే కొన్నింటికి ఆన్సర్ చేసి రావచ్చు.

డి. ఒక్కోసారి ఎగ్జాంలో జవాబు సడన్‌గా స్ట్రైక్ అవుతుంది. ఇది నెగిటివ్ మార్కు మేనేజ్‌మెంట్‌లో బాగా ఉపయోగపడుతుంది.

ఇ. తెలియని ప్రశ్నలకి జవాబు గుర్తించాలి అనుకున్నపుడు యాదృచ్ఛికంగా ఆలోచించకండి. కొంతలో కొంత సబ్జక్టివ్‌గా ఆలోచించండి.

ఎఫ్. నెగిటివ్ మార్కు అనేది ఒక ఊహాత్మక సవాలు. పేపర్ స్టాండర్డ్‌ని బట్టి, రాయగల ఉద్యోగార్థులను అంచనా వేసి నెగిటివ్ మార్కింగ్ జోలికి వెళ్ళాలి.

జి. ఒక ప్రశ్నకి ఇచ్చిన నాలుగు ఆప్షన్‌లలో కనీసం రెండు తెలిసుంటే, మిగిలిన రెండిటిలో ఏదో ఒక ఆన్సర్ అయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి నెగిటివ్ మార్కుతో మనం ఇలాంటి ఛాన్స్ తీసుకోవచ్చు. అసలు నాలుగూ తెలియకపోతే మాత్రం నెగిటివ్ జోలికి వెళ్ళకండి.

**హెచ్.నెగిటివ్ మార్కు మేనేజ్‌మెంట్ దశలు ....**

ఎ. మొదట నూటికి నూరు శాతం తెలిసిన జవాబులు చేయండి.

బి. రెండోదిగా, మీకు సందేహం ఉన్నవాటికి జవాబులు రాయండి.

సి. మూడోది, మరియు చివరది.. అస్సలు వందకివంద శాతం మీకు తెలియని జవాబుల ప్రశ్నలయి ఉండాలి. వీనిలో చివరగా మీకు ఏదయినా గుర్తొచ్చినా, అది కూడా పాక్షికంగా అయినా నెగిటివ్ మేనేజ్‌మెంట్ చేయవచ్చు.

ఐ. నెగిటివ్ మార్కు ఉన్నపుడు ఒకవేళ మీకు 100 ప్రశ్నలు తెలియదు అనుకోండి. అప్పుడు ఒకవేళ మీరు జవాబులు చేయడానికి ప్రయత్నించినపుడు కేవలం రెండు లేదా మూడు మాత్రమే రైట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది.

**కనుక నెగిటివ్ మార్కుల జోలికి వెళ్ళకండి. గట్టిగా చెబుతున్నాను.. అసలే పరీక్ష హాలులో ఒత్తిడి ఉంటుంది. దీనికి తోడు ప్రమాదకరమైన ప్రశ్నలతో గేమ్స్ ఆడవద్దు. సమాధానాలపై జూదం చేయకండి. వందశాతం తెలిస్తేనే జవాబు పెట్టండి. లేకుంటే దానిని వదిలేయండి. నెగిటివ్ మార్కుల కారణంగా ఎక్కువ ప్రశ్నలకి జవాబులు గుర్తించి మార్కులు కోల్పోవటానికన్నా నమ్మకంగా తక్కువ ప్రశ్నలకు జవాబులు గుర్తించి వస్తే చాలును.**

**మీ అందరికీ బెస్టాఫ్ లక్.**



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

---

డియస్సీ టెట్ ప్రత్యేకం

## జాగ్రఫీ



**అంటార్కిటికా ఖండం**

- 5వ అతిపెద్ద ఖండం. దీనినే మంచుభూమి అని పిలుస్తారు.
- అధిక పరిమాణంలో మంచినీరు లభ్యమయ్యే ఖండము.
- మానవ సంచారము మరియు వృక్షాలు లేని ఖండము.
- అంటార్కిటికాను రెండుగా విభజిస్తున్న పర్వతాలు ట్రాన్స్ అంటార్కిటికా పర్వతాలు.
- అంటార్కిటికాను చేరిన మొదటి వ్యక్తి రాల్డ్ అముడ్సన్
- అంటార్కిటికా ఖండంలోని క్రియాశీల అగ్ని పర్వతాలు మౌంట్ ఎరిబస్
- అంటార్కిటికా వలయాన్ని దాటిన మొదటి వ్యక్తి జేమ్స్ కుక్
- అంటార్కిటికాలో ఎత్తైన శిఖరం విన్సన్ మాసిఫ్ (514 మీ)



- అంటార్కిటికాలో లోతైన ప్రాంతం బెన్‌ట్లీ ట్రెంచ్
- అంటార్కిటికాలో పొడవైన పర్వతశ్రేణి క్వీన్ మౌడ్ రేంజ్
- ప్రపంచంలో అతిపెద్ద హిమానీ నదం లాంబార్డ్, అంటార్కిటికాలో ఉంది.
- భారత్-అంటార్కిటికా ఖండంలో ఏర్పాటు చేసిన పరిశోధనా కేంద్రాలు 1. దక్షిణ గంగోత్రి (1983), 2. మైత్రి (1989), 3.భారతి (2012)
- అంటార్కిటికా ప్రాంతంలో లభ్యమయ్యే జంతు సంపద : సీల్ చేపలు, క్రిల్ అనే రొయ్య, పెంగ్విన్ పక్షులు.
- ప్రపంచంలో నమోదు చేయబడిన అత్యల్ప ఉష్ణోగ్రత గల ప్రదేశం : అంటార్కిటికాలోని ఓస్టాక్ -88.30 సెం.గ్రే (1960)



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

---

## విద్య, ఉద్యోగ సమాచారం



**గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లు**

ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లు ఫిబ్రవరి 13న ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఈ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారిక వెబ్‌సైట్ (https://psc.ap.gov.in/ - Download Hall Ticket) నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**త్వరలో టీజీపీఎస్సీ గ్రూప్-1 రాత పరీక్ష ఫలితాలు**

తెలంగాణ రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసు పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షల ఫలితాల వెల్లడికి అడ్డంకులు తొలగిపోయాయి. జీవో నం.29కు వ్యతిరేకంగా దాఖలైన రెండు పిటిషన్లను ఫిబ్రవరి 3వ తేదీన సుప్రీంకోర్టు కొట్టివేయటంతో ఫలితాల వెల్లడికి గల అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో గ్రూప్-1 ఫలితాలను టీజీపీఎస్సీ త్వరలో వెల్లడించనుంది.

**ఏపీ ప్రవేశ పరీక్షల షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ తాజాగా విడుదలైంది. ఈ షెడ్యూలు ప్రకారం ఏపీ ఉమ్మడి ప్రవేశ పరీక్షల వివరాలు :

- ఏపీ ఆర్‌సెట్ (పీహెచ్‌డీ) 2025 పరీక్ష తేదీ: మే 2 నుంచి 5 వరకు
- ఏపీ ఈసెట్ (ఇంజినీరింగ్ డిప్లొమా లేటరల్ ఎంట్రీ) 2025 పరీక్ష తేదీ: మే 6
- ఏపీ ఐసెట్ 2025 (ఎంబీఏ, ఎంసీఏ) పరీక్ష తేదీ: మే 7
- ఏపీ ఈఏపీసెట్ 2025 (అగ్రికల్చర్, ఫార్మా) పరీక్ష తేదీ: మే 19, 20
- ఏపీ ఈఏపీసెట్ 2025 (ఇంజినీరింగ్) పరీక్ష తేదీ: మే 21 నుంచి 27 వరకు
- ఏపీ లాసెట్ (ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం) 2025 పరీక్ష తేదీ: మే 25
- ఏపీ పీజీఈసెట్ (ఎంటెక్, ఎంఫాం) 2025 పరీక్ష తేదీ: జూన్ 5, 6, 7
- ఏపీ ఎడ్‌సెట్ (బీఈడీ) 2025 పరీక్ష తేదీ: జూన్ 8
- ఏపీ పీజీసెట్ (ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం) 2025 పరీక్ష తేదీ: జూన్ 9 నుంచి 13 వరకు
- ఏపీ పీజీసెట్ (బీపీఈడీ, యూజీ డీపీఈడీ, ఎంపీఈడీ) 2025 పరీక్ష తేదీ: జూన్ 25

- ఈఏడాది తెలంగాణలో ఇంటర్మీడియట్ హాల్‌టికెట్లపై పరీక్షా కేంద్రం లొకేషన్ క్యూఆర్‌కోడ్ రూపంలో ఉండనుంది. ఈ క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి మీ పరీక్షా కేంద్రం వివరాలు, అడ్రస్ తెలుసుకోవచ్చు.

# TG Intermediate Model Question Papers

# ECONOMICS



## Intermediate, Economics - Ist Year
## Model Question Paper

**Time : 3 Hrs** **Max. Marks : 100**

**SECTION - A (3x10=30)**

Note :1) Answer ANY THREE of the Following questions in 40 lines each.
2) Each question carries TEN marks.

1. Describe the law of diminishing marginal utility, its limitations and importance.
2. Critically examine the law of variable proportions.
3. Explain the meaning of perfect competition. Illustrate the mechanism of price determination under perfect competition.
4. What are various methods of calculating national income? Explain them.
5. Explain the keynesian theory of employment.

**SECTION - B (8x5=40)**

Note : i) Answer any EIGHT of fhe following questions in 20 lines each.
ii) Each question carries FIVE marks.

6. What is utility? What are its types?
7. Analyze the characteristics of wants?
8. Illustrate the reasons for negative sloping demand curve.
9. What are the factors that determine the demand?
10. What are the internal economics of scale?
11. What is monopoly? What are its characteristics?
12. What are the determining factors of real wages?
13. What are the factors that determine national income?
14. What are the sources of public revenue?
15. Explain the primary and secondary functions of money.
16. What is statistics? Explain its relationship with economics?
17. What is Arithmatic mean? What are its merits and drawbacks?

**Section - C (15x2=30)**

Note : i) Answer any FIFTEEN of the following questions in 5 lines each.
ii) Each question carries 2 marks.

18. Micro Economics
19. Wealth Concept.
20. Ordinal Utility.
21. Indifference Map
22. Demand Function
23. Cros Demand
24. Unitary Elastic Demand
25. Opportunity Cost
26. Oligopoly.
27. Contract rent.
28. Net Interest.
29. Expand CSO and its responsibility.
30. Budget
31. J.B. Say's Law of markets.
32. Net Banking and its merits.
33. Currency.
34. Barter System
35. Pie-diagram
36. Wages : 380, 430, 480, 520, 600, 480 ---> Find mode
37. Compute Median for the following data : 5, 7, 7, 8, 9, 10, 12, 15 and 21

## Intermediate, Economics - Ist Year
## Model Question Paper

**Time : 3 Hrs** **Max. Marks : 100**

సెక్షన్-ఎ

**నోట్ : 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానాలు వ్రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.**

1. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని వివరించి, పరిమితులను, ప్రాధాన్యతను విశదీకరించండి.
2. చరానుపాతాల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. సంపూర్ణ పోటీ అర్ధాన్ని వివరించి, సంపూర్ణపోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి.
4. జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులను వివరించండి.
5. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి.

సెక్షన్ - బి

**నోట్ : -1) ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.**

6. ప్రయోజనం అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు?
7. కోరికల లక్షణాలను వివరించండి.
8. డిమాండ్ రేఖ రుణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి.
9. డిమాండ్‌ను నిర్ణయించే అంశాలు వివరించండి.
10. అంతర్గత ఆదాలను వివరించండి.
11. ఏకస్వామ్యం అంటే ఏమిటి? లక్షణాలను తెల్పండి.
12. నిజ వేతనాలను నిర్ణయించే కారకాలు ఏమిటి?
13. జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి?
14. ప్రభుత్వ రాబడి మార్గాలేవి?
15. ద్రవ్యం ప్రాథమిక, ద్వితీయ విధులను వివరించండి?
16. గణాంకశాస్త్రం అంటే ఏమిటి? అర్ధశాస్త్రంతో దానికి గల సంబంధాన్ని వివరించండి?
17. అంకమధ్యం అంటే ఏమిటి? దాని ప్రయోజనాలు, పరిమితిలను తెల్పండి?

సెక్షన్ - సి

**నోట్ : 1) ఏవైనా పదిహేను ప్రశ్నలకు 5 పంక్తుల్లో సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

18. సూక్ష్మ అర్ధశాస్త్రం
19. సంపద భావన
20. ఆర్డినల్ ప్రయోజనం
21. ఉదాసీనతా పటం
22. డిమాండ్ ఫలం
23. పూరక డిమాండ్
24. ఏకత్వ వ్యాకోచ డిమాండ్
25. అవకాశ వ్యయం
26. పరిమిత స్వామ్యం
27. ఒప్పంద భాటకం
28. నికరవడ్డీ
29. సి.ఎస్.ఓ.ను విస్తరించి, దాని బాధ్యతను తెల్పుము.
30. బడ్జెట్
31. 'సే'-మార్కెట్ సూత్రం
32. నెట్ బ్యాంకింగ్, ప్రయోజనాలు
33. కరెన్సీ
34. వస్తు మార్పిడి పద్ధతి
35. పై రేఖా చిత్రం (ఫై రేఖా చిత్రం)
36. వేతనాలు : 380, 430, 480, 520, 600, 480, 555 --- బాహుళకం కనుక్కోండి.
37. కింద తెలిపిన విలువలకు మధ్యగతమును కనుక్కోండి.
5, 7, 7, 8, 9, 10, 12, 15 మరియు 21

## Intermediate, Economics - II Year
## MODEL QUESTION PAPER

**TIme : 3 Hrs** **Max. Marks : 100**

**SECTION - A (3x10=30)**

Note : i) Answer any THREE of the following questions in 40 Lines each.
ii) Each question carries TEN marks.

1. Analyze critically the characteristics of developing economics with special reference to India.
2. Explain the remedial measures of poverty and unemployment in India.
3. Describe the causes for low productivity in agriculture.
4. Critically examine the industrial policy resolution, 1991.
5. Briefly explain the development and welfare programmes of the government of Telangana.

**Section - B (8x5=40)**

Note : i) Answer ANY EIGHT of the following questions in 20 lines each.
ii) Each question carries FIVE marks.

6. Explain the National Health Policy (NHP), 2017.
7. Examine the different types of unemployment.
8. Examine the causes for poverty in India.
9. Write a note on NITI-Aayog.
10. What are the causes of Rural Indebtedness.
11. Explain the functions of NABARD.
12. Indicate the measures to solve the problems of small scale industries.
13. What are the major objectives of LIC
14. Analyse the differences between GATT and WTO
15. Why should we protect the environment.
16. Write brief note on education profile of the state.
17. Discuss the importance of Kaleshwaram Project.

**SECTION - C (15x2-30)**

Note : i) Answer ANY FIFTEEN of the following questions in 5 lines eac.
ii) Each question carries TWO Marks.

18. Economic growth
19. Infant mortality rate.
20. Literacy rate.
21. Janani Suraksha Yojana
22. Per Capita Income
23. Balanced Regional Development.
24. Perspective planning and Annual planning
25. Green Revolution.
26. Buffer Stock
27. Food Corporation of India.
28. Liberalisation.
29. Make in India
30. Bharat Net
31. Teritary Sector
32. FDI
33. Balance of Payments.
34. Types of Environment.
35. Sustainable development.
36. Image Tower
37. TS-iPass

## Intermediate, Economics - II Year
## MODEL QUESTION PAPER

**TIme : 3 Hrs** **Max. Marks : 100**

సెక్షన్-ఎ

**నోట్ : 1) ఏవైనా మూడు ప్రశ్నలకు 40 పంక్తుల్లో సమాధానమిమ్ము.**
**2) ప్రతి ప్రశ్నకు పది మార్కులు.**

1. భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.
2. భారతదేశంలో పేదరికం, నిరుద్యోగితల నివారణా చర్యలను వివరించండి.
3. వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి.
4. పారిశ్రామిక విధాన తీర్మానం, 1991ను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
5. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించండి.

సెక్షన్ - బి

**నోట్ : 1) ఏవైనా ఎనిమిది ప్రశ్నలకు 20 పంక్తుల్లో సమాధానమిమ్ము. 2) ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు.**

6. జాతీయ ఆరోగ్య విధానం (ఎన్‌హెచ్‌పి), 2017ని వివరించండి.
7. వివిధ నిరుద్యోగిత రకాలను పరిశీలించండి.
8. భారతదేశంలో పేదరికానికి గల కారణాలను వివరించండి.
9. నీతి - ఆయోగ్‌పై లఘు వ్యాఖ్యలను రాయండి.
10. గ్రామీణ రుణగ్రస్తతకు గల కారణాలేవి.
11. నాబార్డ్ విధులను తెల్పండి.
12. చిన్నితరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించే చర్యలను సూచించండి.
13. జీవిత బీమా (ఎల్ఐసి) సంస్థ ప్రధాన లక్ష్యాలేవి?
14. గాట్ మరియు డబ్ల్యు.టి.ఓ. మధ్యగల భేదాలను విశ్లేషించండి.
15. పర్యావరణాన్ని ఎందుకు సంరక్షించాలి?
16. రాష్ట్రంలో విద్య తీరుతెన్నులను క్లుప్తంగా వ్యాఖ్యానించండి.
17. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను చర్చించండి.

సెక్షన్ - సి

**నోట్ : 1) ఏవైనా 15 ప్రశ్నలకు 5 పంక్తుల్లో సమాధానమిమ్ము.**
**2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

18. ఆర్థిక వృద్ధి
19. శిశుమరణాల రేటు
20. అక్షరాస్యతారేటు
21. జననీ సురక్షా యోజన
22. తలసరి ఆదాయం
23. సంతులిత ప్రాంతీయాభివృద్ధి
24. దీక్షదర్శి ప్రణాళిక, వార్షిక ప్రణాళిక
25. హరితవిప్లవం
26. బఫర్ నిల్వ
27. భారత ఆహార సంస్థ
28. సరళీకరణ
29. భారతదేశంలో తయారుచేయుట (మేక్ ఇన్ ఇండియా)
30. భారత్ నెట్
31. తృతీయరంగం
32. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)
33. విదేశీ వర్తక చెల్లింపుల శేషం
34. పర్యావరణ రకాలు
35. సుస్థిరమైన అభివృద్ధి
36. ఇమేజ్ టవర్
37. టిఎస్-ఐపాస్



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరి 23, 2025

# పేపర్-1 ఏపీ హిస్టరీ, పాలిటీ

## గ్రాండ్ టెస్ట్

1. జతపరుచుము

| జానపద కథలు | గానం చేసేవారు |
|---|---|
| ఎ. ఎల్లమ్మ కథ | 1. బవనీలు |
| బి. సదాశివారెడ్డి కథ | 2. శారదకాండ్రు |
| సి. కన్యకా పరమేశ్వరి కథ | 3. వీరముష్టివారు |
| డి. శెట్టి కథలు | 4. పంబవారు |

సరైన సమాధానము గుర్తించండి.
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-1, బి-2, సి-3, డి-4
3. ఎ-3, బి-2, సి-1, డి-4
4. ఎ-2, బి-4, సి-3, డి-1

2. శాతవాహనుల కాలంలో పల్నాడు దేనికి ప్రసిద్ధి?
1. బంగారం 2. వజ్రాలు
3. వస్త్రాలు 4. వెండి నగిషీలు

3. బౌద్ధులకు అభయమిస్తున్న మాంధాత శిల్పం ఇక్ష్వాకుల కాలంలో ఏ ప్రాంతంలో లభించింది?
1. గుంటుపల్లి 2. జగ్గయ్యపేట
3. అమరావతి 4. నాగార్జునకొండ

4. గాంధార శిల్పకళ దేనికి సంబంధించినది?
1. ద్రవిడ 2. హైందవ
3. బౌద్ధ 4. అజీవక

5. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దదైన బౌద్ధస్థూపం ఎక్కడ కనుగొనబడినది?
1. నేలకొండపల్లి 2. గుంటుపల్లి
3. భట్టిప్రోలు 4. అమరావతి

6. బెజవాడలో జైనులకు 'నదుంబవసతి'ని నిర్మించినది ఏ రాజవంశీయులు?
1. విష్ణుకుండినులు 2. వేంగీ చాళుక్యులు
3. కాకతీయులు 4. శాలంకాయనులు

7. తూర్పు చాళుక్యులతో నిరంతరం పోరాడిన రాజులు?
1. ఇక్ష్వాకులు 2. పల్లవులు
3. రాష్ట్రకూటులు 4. మౌర్యులు

8. వేంగి చాళుక్యుల కాలంలో వర్తక సంఘానికి ప్రధాన కేంద్రం?
1. పెనుగొండ 2. అమరావతి
3. భట్టిప్రోలు 4. మచిలీపట్నం.

9. విష్ణుకుండినుల రాజులు పరిపాలించిన కాలాన్ని ఆధారంగా మొదటి నుండి చివరికి వరుస క్రమాన్ని అమర్చి, సరైన క్రమములో గుర్తించండి.
1. ఇంద్రవర్మ, మాధవవర్మ-1, గోవిందవర్మ, మాధవవర్మ-2
2. ఇంద్రవర్మ, విజయేంద్రవర్మ, గోవిందవర్మ, మాధవవర్మ-1
3. గోవిందవర్మ, మాధవవర్మ-1, మాధవవర్మ-2, ఇంద్రవర్మ
4. గోవిందవర్మ, ఇంద్రవర్మ, మాధవవర్మ-1, మాధవవర్మ-2

10. తూర్పు చాళుక్యుల రాజు అయిన రాజరాజ నరేంద్రుడు క్రింది వాటిలో ఏ ఆలయాన్ని నిర్మించారు?
1. రాజరాజేశ్వరాలయం
2. మార్కండేయ ఆలయం
3. వేణుగోపాలస్వామి ఆలయం
4. కోటిలింగాల ఆలయం.

11. 'నీతిసారం' అను గ్రంథమును తెలుగులో రచించినది ఎవరు?
1. కాకతి రుద్రుడు 2. గణపతి దేవుడు
3. శివదేవయ్య 4. భీమకవి

12. రెడ్డిరాజుల కాలంలో ఘనంగా జరిగిన ఉత్సవాలు ఏవి?
1. కోడిపందాలు 2. వసంతోత్సవాలు
3. దేవి నవరాత్రులు 4. జాతరలు

13. హన్మకొండ సమీపంలోని కాకతి పద్మాక్షి దేవాలయాన్ని నిర్మించిన కాకతీయ రాజు?
1. రెండవ ప్రోలరాజు 2. రుద్రదేవుడు
3. గణపతి దేవుడు 4. బేతరాజు

14. ప్రసిద్ధి చెందిన అమరావతి స్తూపాన్ని విస్తరించి, అక్కడ మహా చైత్యం చుట్టూ గొప్ప ప్రాకారాన్ని నిర్మించినవారు?
1. గౌతమీపుత్ర శాతకర్ణి 2. యజ్ఞశ్రీ శాతకర్ణి
3. పులోమావి 4. హాలుడు

15. ఆంధ్రదేశంలో చిట్టచివరి బౌద్ధ ఆచార్యుడు ఎవరు?
1. బుద్ధ పాలితుడు 2. ఆనందుడు
3. ధర్మకీర్తి 4. భావ వివేకుడు

16. ఆంధ్ర కురుక్షేత్రంగా పిలువబడిన ప్రాంతం ఏది?
1. విజయవాడ 2. గురజాల
3. కర్నూలు 4. కారంపూడి

17. రాజవాల్మీకి, రాజవ్యాసుడు అను బిరుదులు పొందిన విజయనగర చక్రవర్తి ఎవరు?
1. రెండో హరిహరరాయలు 2. బుక్కరాయలు
3. దేవరాయలు 4. అచ్యుతరాయలు.

18. 'తోలు బొమ్మలాట' ఏ రాజుల కాలం నాటి ముఖ్య వినోదం?
1. రెడ్డిరాజులు 2. కాకతీయులు
3. విజయనగర 4. తూర్పు చాళుక్యులు

19. మొదటిసారిగా 'తెలుగు భాషను' ఉపయోగించిన ఘనత ఎవరికి దక్కింది?
1. జయసింహుడు 2. రాజరాజనరేంద్రుడు



3. గణపతి దేవుడు 4. శ్రీకృష్ణ దేవరాయలు

20. శ్రీశైలంలో పాతాళగంగకు వెళ్ళే మార్గంలో యాత్రికుల కొరకు మెట్లు నిర్మించినవారు?
1. ఇక్ష్వాకులు 2. శాతవాహనులు
3. రెడ్డిరాజులు 4. కాకతీయులు

21. తెలుగులోని మొదటి రాజకీయ పత్రిక ఏది?
1. ఆంధ్ర ప్రకాశిక 2. సత్యదూత
3. క్రిసెంట్ 4. దేశాభిమాని

22. సహాయ నిరాకరణ ఉద్యమంలో జైలుశిక్ష అనుభవించిన మొదటి మహిళ?
1. యామిని పూర్ణతిలకం
2. దువ్వూరి సుబ్బమ్మ
3. మాగంటి అన్నపూర్ణమ్మ
4. రుక్మిణి భాయి

23. జస్టిస్ వాంఛూ కమిటీ నియమించబడిన సంవత్సరం?
1. 1950 2. 1951
3. 1952 4. 1953

24. కన్యాశుల్కం మొట్టమొదట ఏ సంవత్సరంలో ప్రదర్శించబడినది?
1. 1892 2. 1893
3. 1894 4. 1895

25. మద్రాసు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో మద్రాసు శాసనసభ స్పీకర్?
1. బులుసు సాంబమూర్తి
2. పానగల్ రాజా 3. వి.వి. గిరి
4. త్యాగరాయ చెట్టియార్

26. ఏ రాజు తన పాలనా కాలంలో 108 యుద్ధాలు చేసి ఆ యుద్ధాల పాప పరిహారంగా 108 శివాలయాలు నిర్మించాడు?
1. రాజరాజ నరేంద్రుడు
2. రెండవ విజయాదిత్యుడు
3. మూడవ విష్ణువర్ధనుడు
4. చాణుక్య భీముడు

27. కాకతీయుల కాలంలో విధించే పన్నులను జతపరచండి?

| పార్ట్-ఎ | పార్ట్-బి |
|---|---|
| ఎ. అరి | 1. భూమి శిస్తు |
| బి. అలిము | 2. కూరగాయమీద పన్ను |
| సి. పుల్లరి | 3. పచ్చిక బీడులపై పన్ను |
| డి. గాండీ | 4. మోటబావి మీదవేసే పన్ను |

సరైన సమాధానము గుర్తించుము.
1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-3, బి-4, సి-1, డి-2
3. ఎ-2, బి-3, సి-1, డి-3
4. ఎ-4, బి-1, సి-2, డి-3

28. నిజాం రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ ఏ సంవత్సరంలో స్థాపించబడినది?
1. 1927 2. 1928
3. 1929 4. 1930

29. 1857 తిరుగుబాటుకు మద్దతు తెలపని వర్గాలు ఏవి?
1. సంస్థానాధీశులు
2. రైతులు
3. భూస్వాములు
4. మధ్యతరగతి విద్యావంతులు

30. 'ఉప్పు పాట'ను రచించినవారు?
1. త్రిపురనేని
2. గరికపాటి మల్లావధాని
3. లక్ష్మీపతి
4. ప్రకాశం పంతులు

31. సహాయ నిరాకరణోద్యమాన్ని విరమిస్తున్నట్లు తీర్మానం చేసిన సమావేశం?
1. విజయవాడ 2. బార్డోలి
3. కలకత్తా 4. పూనే

32. జతపరచుము

| | |
|---|---|
| ఎ. బొబ్బిలి యుద్ధం | 1. 1757 |
| బి. అంబూర్ యుద్ధం | 2. 1749 |
| సి. చందుర్తి యుద్ధం | 3. 1758 |
| డి. పద్మనాభ యుద్ధం | 4. 1794 |

సరైన సమాధానము గుర్తించుము
1. ఎ-2, బి-3, సి-1, డి-4
2. ఎ-1, బి-4, సి-2, డి-3
3. ఎ-3, బి-4, సి-1, డి-2
4. ఎ-1, బి-2, సి-3, డి-4

33. చల్లపల్లి మిగులు భూములను ఏ సంవత్సరం నాటికి పేద ప్రజలకు పంచడం జరిగింది?
1. 1985 2. 1986
3. 1987 4. 1988

34. అభ్యుదయ రచయితల సంఘం ఆంధ్రదేశ శాఖ ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1. 1935 2. 1936
3. 1937 4. 1938

35. ప్రభుత్వం బహిష్కరించిన సాంఘిక నాటకాలు?
1. స్వరాజ్య సోపానం, గాంధీ విజయం
2. నవయుగం, గాంధీ మహోదయం
3. గాంధీ మహాత్ముడు అను కలియుగ ప్రహ్లాదుడు
4. పైవన్నీ

36. ఏ ఆంధ్ర మహాసభలో స్త్రీలు మరియు రైతులు పాల్గొనుట జరిగింది?
1. విజయవాడ సభ 2. విశాఖపట్నం సభ
3. కాకినాడ సభ 4. నెల్లూరు సభ

37. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఏర్పడిన సంవత్సరం ఏది?
1. 1918 జనవరి 22 2. 1919 మే 6
3. 1921 మే 29 4. 1929 డిసెంబరు 3

38. 112లో గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల సంయుక్త సమావేశం ఎక్కడ జరిగింది?
1. కాకినాడ 2. తెనాలి
3. నిడదవోలు 4. విజయవాడ

39. దేశీయ పత్రికల మీద మొదటిసారి నిర్బంధాలు ఎప్పుడు మొదలయ్యాయి?
1. 1795 2. 1796
3. 1797 4. 1798

40. 1958లో ఎంతమంది సభ్యులతో శాసనమండలి ఏర్పాటైంది?
1. 60మంది 2. 70మంది
3. 90మంది 4. 50మంది

41. జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోను భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు చీలిపోయింది?
1. 1964 2. 1965
3. 1966 4. 1967

42. ఈ క్రింది ఇవ్వబడిన బహమనీ రాజ్యాలు మరియు వాటి స్థాపకులను సరిగ్గా జతపరచుము.

| బహమనీ రాజ్యం | స్థాపకుడు |
|---|---|
| ఎ. బీజాపూర్ | 1. యూసఫ్ ఆదిల్‌షా |
| బి. బీదర్ | 2. అమీర్ ఖాసిం బరీద్ |
| సి. అహమ్మద్‌నగర్ | 3. మాలిక్ అహమ్మద్ |
| డి. బీరార్ | 4. ఫతే ఉల్లా ఇమాద్ ఉల్‌ముల్క్ |
| ఇ. గోల్కొండ | 5. కులీ కుతుబ్ షా |

సరైన సమాధానము గుర్తించుము.
1. ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-1
2. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
3. ఎ-1, బి-2, సి-5, డి-3, ఇ-4
4. ఎ-3, బి-5, సి-4, డి-1, ఇ-2

43. నక్సల్ బరీ ఉద్యమానికి నాయకత్వం వహించినవారు ఎవరు?
1. చారు మజుందార్ 2. అశీష్ ఛటర్జీ
3. కానూ సన్యాల్ 4. పై వారందరూ

44. సమైక్య ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలనే ఆశను మొదట వెలువరించినవారు?
1. కడప కోటిరెడ్డి
2. కొండా వెంకటప్పయ్య
3. మాడపాటి హనుమంతరావు
4. ఎన్.వి. రామమూర్తి.

45. ద్వితీయ ఆంధ్ర మహాసభలు ఎప్పుడు జరిగాయి?
1. 1952 2. 1953
3. 1954 4. 1955

**Model Paper Prepared by Perfect Academy, Hyderabad**

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరి 23, 2025 పేపర్-1 ఏపీ హిస్టరీ, పాలిటీ గ్రాండ్ టెస్ట్

**46. గోల్కొండ రాజ్యంలో రాష్ట్రాలని ఏమని పిలిచేవారు?**
1. ఖాస్లా 2. తరఫ్‌లు
3. సర్కార్ 4. పరగణా

**47. ఆంగ్ల కంపెనీలో ప్రసిద్ధి గాంచిన దుబాసీ ఎవరు?**
1. కాంద్రేగుల జోగిపంతులు
2. పెదరంగారావు 3. కాకానిసుబ్బారావు
4. వేంకటపతిరాయలు

**48. బ్రిటీష్‌వారు ఆంధ్రదేశంలోని సర్కారు ప్రాంతాన్ని ఎన్ని జిల్లాలుగా విభజించారు?**
1. 7 2. 9
3. 8 4. 5

**49. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అనే సంస్థ ఏ సంవత్స రంలో అవతరించింది?**
1. 1927 2. 1928
3. 1929 4. 1930

**50. 1846లో రాయలసీమ ప్రాంతంలో ఆంగ్లేయు లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినదెవరు?**
1. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. దర్శి చెంచయ్య
4. గద్దె లింగయ్య

**51. కోస్తా ఆంధ్రా - రైతు సంఘం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?**
1. 1928-29 2. 1925-26
3. 1929-30 4. 1930-31

**52. స్వరాజ్యపార్టీ ఆంధ్రశాఖ అధ్యక్షులు ఎవరు?**
1. టంగుటూరి ప్రకాశం
2. బూర్గుల రామకృష్ణ
3. అయ్యదేవర కాళేశ్వరరావు
4. గౌతు లచ్చన్న

**53. 'గరగలు' కళారూపం ఏ జిల్లాలో పేరుపొందింది?**
1. శ్రీకాకుళం 2. ఒంగోలు
3. విశాఖపట్నం 4. గోదావరి జిల్లాలు

**54. ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఏ జిల్లాలో జన్మించారు?**
1. కడప 2. కర్నూలు
3. చిత్తూరు 4. అనంతపురం

**55. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్థానాలు?**
1. 170 2. 175
3. 165 4. 180

**56. ద్రావిడ వాదాన్ని వ్యాప్తి చేసిన ప్రథమాంధ్రుడుగా పేరు గాంచినవారు?**
1. త్రిపురనేని రామస్వామి చౌదరి
2. కట్టూరి చంద్రమౌళి
3. మాడపాటి హనుమంతరావు
4. కె.ఎల్. రావు

**57. చైతన్య స్రవంతి అనే రచనా శైలిని తెలుగులో తొలిసారి పరిచయం చేసినవారు?**
1. పాపయ్యశాస్త్రి 2. దేవులపల్లి
3. బుచ్చిబాబు 4. బాపిరాజు

**58. భారతదేశానికొక జాతీయ జెండా అనే గ్రంథాన్ని రాసినవారు?**
1. పింగళి వెంకయ్య
2. పట్టాభి సీతారామయ్య
3. వెంకటరత్నం నాయుడు
4. ఎన్.జి. రంగా

**59. తెలుగులో తొలి యక్షగాన కవయిత్రి ఎవరు?**
1. తాళ్ళపాక తిమ్మక్క 2. బాల పాపాంబ
3. మొల్ల 4. రంగాజమ్మ

**60. ఎవరి రాజీనామా పత్ర సమర్పణతో ఆంధ్ర మహాసభ కార్యకలాపాలు ఆగిపోయాయి?**
1. సర్ విజయానంద్ 2. ఎన్.ఎం. శాస్త్రి
3. సూర్యనారాయణరావు 4. టి.ఎం. నాయర్

**61. ఆంధ్ర జనసంఘం తొలి సమావేశం ఎక్కడ జరిగింది?**
1. తెనాలి 2. హైదరాబాద్
3. విశాఖపట్నం 4. కాకినాడ

**62. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ సమయంలో జాయింట్ సెలక్ట్ కమిటీ మొదట ఏ పేరును సూచించింది?**
1. ఆంధ్ర తెలంగాణ 2. తెలంగాణాంధ్ర
3. విశాలాంధ్ర 4. ఏదీకాదు

**63. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు 'కర్నూలు సర్కులర్'ను విడుదల చేసిన సందర్భం?**
1. వందేమాతరం ఉద్యమం
2. క్విట్ ఇండియా ఉద్యమం
3. ఉప్పు సత్యాగ్రహం
4. సహాయ నిరాకరణోద్యమం

**64. క్రీ.శ. 885 నాటి బెజవాడ శాసనం ఎవరి కాలానికి సంబంధించినది?**
1. విజయాదిత్య 2. విమలాదిత్య
3. యుద్ధమల్ల 4. చాళుక్య భీమ

**65. ఉజ్జయిని రాజకన్య ఏ ఇక్ష్వాకు రాజుకు భార్య?**
1. శాంతమూల 2. వీరపురుష దత్తుడు
3. రుద్రపురుష 4. ఎహువల శాంతమూల

**66. సర్ థామస్ మన్రో రాయలసీమ ప్రాంతంలో ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానము ఏది?**
1. జమీందారీ విధానము
2. రైత్వారీ విధానము 3. మహల్‌వారీ విధానము
4. వేలమువేయు విధానము

**67. కంచి వరకు సామ్రాజ్యాన్ని విస్తరింపజేసిన మహాశక్తివంతుడైన కాకతీయ రాజు?**
1. మొదటి బేతరాజు 2. మొదటి ప్రోలరాజు
3. రెండవ ప్రోలరాజు 4. గణపతి దేవుడు

**68. 15వ శతాబ్దిలో రాత కోసం కాగితాన్ని వాడినట్లు చెప్పినవారు?**
1. శ్రీనాథుడు 2. ఎర్రాప్రగడ
3. పోతన 4. కుమారగిరి రెడ్డి

**69. ఆంధ్రలో తొలివితంతు పునర్వివాహం జరిగిన సంవత్సరం?**
1. 1880 2. 1881
3. 1882 4. 1883

**70. విజయనగర సామ్రాజ్యం యొక్క అవశేషాలను ఎక్కడ చూడవచ్చు?**
1. బీజాపూర్ 2. హంపి
3. బరోడా 4. గోల్కొండ

**71. ఆంధ్ర రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి ఎవరు?**
1. టంగుటూరి ప్రకాశం 2. తెన్నేరు విశ్వనాథం
3. నీలం సంజీవరెడ్డి 4. బెజవాడ గోపాలరెడ్డి



**72. తుళువ వంశ స్థాపకుడెవరు?**
1. విద్యారణ్యుడు 2. వీర నరసింహుడు
3. శ్రీకృష్ణ దేవరాయలు 4. అచ్యుత దేవరాయలు

**73. సోషలిస్టు పార్టీ యొక్క ఆంధ్ర విభాగానికి ప్రథమ కార్యదర్శి ఎవరు?**
1. ఎన్.జి. రంగా 2. కె. లింగరాజు
3. ఎం. అన్నపూర్ణయ్య
4. అల్లూరి సత్యనారాయణరాజు

**74. శాతవాహనుల కాలంనాటి పశ్చిమ ప్రాంత రేవు?**
1. బ్రోచ్ 2. సోపార
3. మోటుపల్లి 4. అరికమేడు

**75. అల్లూరి సీతారామరాజు ఏ తెగకి చెందినవాడు?**
1. కొండ 2. సంతాలీ
3. కోయ 4. గోండు

**76. రాజ్యాంగ నిర్మాతలు ప్రవేశికను రూపొందిం చుటలో ఈ క్రింది వాటిలో దేని నుండి స్ఫూర్తి, ప్రేరణ పొందారు?**
1. ఫ్రెంచ్ విప్లవం-స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం
2. రష్యా విప్లవం - సాంఘిక, ఆర్థిక, రాజకీయ క్షేమం
3. అమెరికా విప్లవం - రాజ్యాంగ ప్రవేశిక భావన
4. పైవన్నీ

**77. క్రిప్స్ రాయభారం 1942కి సంబంధించి క్రింది వాటిలో ఏది/ఏవి సరైనవి?**
1. భారతీయులు రెండవ ప్రపంచ యుద్ధం నందు బ్రిటీష్ వారికి సహాయం చేయుట
2. భారతీయులకు తాత్కాలిక స్వాతంత్ర్యం అందజేయుట
3. రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయుట
4. పైవన్నీ

**78. క్రింది స్టేట్‌మెంట్‌లను పరిశీలింపుము.**
**ఎ. కేంద్ర, రాష్ట్ర జాబితాలను వేరుచేసారు.**
**బి. కేంద్రంలో ద్విసభా పద్ధతిని ప్రవేశపెట్టారు.**
**సి. సెంట్రల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసారు.**
**పై స్టేట్‌మెంట్‌లలో గల అంశాల క్రింద పేర్కొనబడిన ఏ చట్టం ద్వారా చేయబడినవి?**
1. భారత ప్రభుత్వ చట్టం 1919
2. భారత స్వాతంత్ర్య చట్టం 1947
3. భారత ప్రభుత్వ చట్టం 1909
4. భారత ప్రభుత్వ చట్టం 1858

**79. క్రింది వాటిలో సరి అయినది ఏది?**
ఎ. ఓటు హక్కు అనునది ఒక రాజ్యాంగ హక్కు
బి. భారత రాజ్యాంగంలోని పీఠిక అమెరికా రాజ్యాంగాన్ని పోలి ఉంటుంది.
సి. ప్రాథమిక విధుల దినోత్సవంగా ప్రతి సంవత్సరం జనవరి 3న జరుపుకుంటాం
డి. భారతదేశంలో సంకీర్ణ ప్రభుత్వాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్రం కేరళ
కోడ్ :
1. ఎ,బి, మరియు సి మాత్రమే
2. బి,సి మరియు డి మాత్రమే
3. ఎ, సి మరియు డి మాత్రమే
4. ఎ, బి, సి మరియు డి

**80. ఈ క్రింది వానిలో సరైన జత ఏది?**
1. నార్వే రాజ్యాంగం : ఎగువ మరియు దిగువ సభల సభ్యుల ఎన్నిక విధానము
2. దక్షిణాఫ్రికా రాజ్యాంగం : రాజ్యాంగ సవరణలు
3. జర్మనీ వైమర్ రాజ్యాంగం : అత్యవసర పరిస్థితులు
4. పైవన్నీ

**81. క్రింది వాటిలో భారత రాజ్యాంగం యొక్క ముఖ్య లక్షణాలను గుర్తించండి?**
ఎ. స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలు
బి. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం
సి. దృఢ, అదృఢ లక్షణాల మిళితం
పై వాటిలో ఏది సరైనది?
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**82. ద్రవ్య బిల్లుకు సంబంధించిన ఈ క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము.**
ఎ. అవి లోక్‌సభలో ప్రవేశపెట్టబడతాయి.
బి. అవి రాజ్యసభలో ప్రవేశపెట్టబడతాయి.
సి. రాజ్యసభ సవరణలను సిఫార్సు చేయగలదు.
డి. ఉభయ సభలకు వాటిపై సమాన అధికారం కలదు.
కోడ్ :
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి మాత్రమే
3. బి మాత్రమే 4. డి మాత్రమే

**83. ఈ క్రింది వానిలో ఏవి రాష్ట్రపతి పాలన ప్రకటన పర్యవసానాలు కాకపోవచ్చు?**
ఎ. రాష్ట్ర శాసనసభ రద్దు
బి. రాష్ట్రంలో మంత్రిమండలిని తొలగించడం
సి. స్థానిక సంస్థలను రద్దు చేయడం
డి. రాష్ట్రాల పరిపాలనను కేంద్రం స్వాధీనం చేసుకోవడం
కోడ్ :
1. ఎ మరియు బి మాత్రమే
2. సి మాత్రమే
3. బి మరియు సి మాత్రమే
4. డి మాత్రమే

**84. కేంద్ర మంత్రిమండలి లిఖితపూర్వక సలహా లేకుండా అత్యవసర పరిస్థితి విధించరాదని తెలిపే భారత రాజ్యాంగ నిబంధన ఏది?**
1. 352 2. 352(3)
3. 353(2) 4. 352(1)

**85. ఈ క్రింది వాటిని జతపరచుము**

| రాష్ట్రపతి వీటో అధికారం | సంబంధిత అంశం |
|---|---|
| ఎ. అబ్సల్యూట్ వీటో | 1. బిల్లును పునః పరిశీలన నిమిత్తం సభకు పంపడం |
| బి. క్వాలిఫైడ్ వీటో | 2. అధిక మెజారిటీతో సభ బిల్లుని అతిక్రమించినపుడు |
| సి. సస్పెన్సివ్ వీటో | 3. ప్రైవేట్ మెంబర్ బిల్లు విషయంలో సంతకం నిరాకరణ |
| డి. పాకెట్ వీటో | 4. ఏమీ బదులివ్వక బిల్లుని తన వద్దనే ఉంచుకొని దానిని వీగిపోయేట్లు చేయడం |

కోడ్‌లు :
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-3,బి-2,సి-1,డి-4
3. ఎ-4,బి-3,సి-1,డి-2
4. ఎ-2,బి-1,సి-4,డి-3

**86. భారత విభాగం : భారత యూనియన్‌కు సంబంధించి క్రింది వాటిలో సరైనది ఏది?**
1.రాష్ట్రాల ఏర్పాటు, సరిహద్దుల మార్పు సంబంధించిన ప్రకరణలు - 1 నుండి 4
2. రాజ్యాంగంలో భారత్‌ను 'రాష్ట్రాల యూనియన్'గా పేర్కొంటారు.
3. పార్లమెంటు ప్రకరణ 3 ప్రకారము రాష్ట్రాలను ఏర్పాటు చేయవచ్చు.
4. పైవన్నీ

**87. క్రింది వాటిని పరిశీలింపుము**
ఎ. జాతీయ స్థాయిలో కేంద్రం, ప్రాంతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటాయి.
బి. ప్రభుత్వ నిర్మాణం క్లిష్టంగా ఉంటుంది.
సి.బాధ్యతలు కేంద్ర-రాష్ట్రాల మధ్య విభాజితమై ఉంటాయి.
పైన వివరించిన లక్షణాలు ఈ క్రింది వాటిలో దేనితో సంబంధం కలిగి ఉన్నాయి?
1. ఏక కేంద్ర ప్రభుత్వం 2. సమాఖ్య ప్రభుత్వం
3.అధ్యక్ష తరహా ప్రభుత్వం
4. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం.

**88. ద్రవ్య బిల్లుకు సంబంధించి సరైనది ఏది?**
ఎ. లోక్‌సభలో మాత్రమే ప్రవేశపెట్టాలి.
బి. రాష్ట్రపతి పూర్వ అనుమతితోనే ప్రవేశపెట్టాలి.
సి.బిల్లు విషయంలో సంయుక్త సమావేశానికి ఆస్కారం లేదు.
డి. రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదించాలి.
పై వాటిలో ఏది సరైనది?
1. ఎ మరియు బి 2. బి మరియు డి
3. సి మాత్రమే 4. ఎ,బి,సి మరియు డి

**89. ఎటువంటి వివక్ష లేకుండా ప్రభుత్వోద్యోగానికి అందరూ అర్హులేనని పేర్కొన్న చట్టం?**
1. ఛార్టర్ చట్టం, 1813
2. ఛార్టర్ చట్టం 1833
3. పిట్స్ ఇండియా చట్టం 1784
4. రెగ్యులేటింగ్ చట్టం, 1773.

**90. భారత రాజ్యాంగం ఏ రోజున ఆమోదించ బడినది మరియు ఏ రోజున అమలులోనికి వచ్చినది?**
1. 26 నవంబరు 1949, జనవరి 26, 1950
2. 29 ఆగస్టు, 1950, డిసెంబరు 9, 1950
3. 26 జనవరి 1949, నవంబరు 26, 1950
4. 22 మార్చి, 1957, జనవరి 24, 1956

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరి 23, 2025

# పేపర్-1 ఏపీ హిస్టరీ, పాలిటీ

## గ్రాండ్ టెస్ట్

**91. క్రింది వాటిలో ప్రత్యేక రాష్ట్రం కోసం డిమాండ్ చేస్తున్న ప్రాంతాలను, సంబంధిత రాష్ట్రాలను జతపరుచుము.**

| గ్రూపు-1 | గ్రూపు-2 |
|---|---|
| ఎ. అస్సాం | 1. విదర్భ |
| బి. కర్ణాటక | 2. లడక్ |
| సి. మహారాష్ట్ర | 3. బోడోలాండ్ |
| డి. జమ్మూ-కాశ్మీర్ | 4. కొడుగు |
| | 5. గూర్ఖాలాండ్ |

కోడ్‌లు :
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-3,బి-4,సి-1,డి-2
3. ఎ-4,బి-5,సి-2,డి-3
4. ఎ-5,బి-2,సి-3,డి-1

**92. క్రింది వాటిలో ప్రాంతీయ మండలాలకు సంబంధించి సరైన స్టేట్‌మెంట్‌ను గుర్తించండి?**
ఎ. 1956 ఫజల్ అలీ కమిషన్ సూచనలను అనుసరించి ఏర్పడింది.
బి. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా ఏర్పాటు చేసారు.
సి. చట్టబద్ధ సంస్థలైన ప్రాంతీయ మండలాలు సలహా మండలాలుగా పనిచేస్తాయి.
డి. ఇవి సంవత్సరంలో 2 సార్లు సమావేశమవ్వాలి.
కోడ్ :
1. ఎ మరియు బి 2. బి మాత్రమే
3. ఎ,డి మరియు బి 4. ఎ,బి,సి,డి

**93. క్రింది వాటిలో రాష్ట్రపతి వీటో చేయలేని అంశాలు ఏవి?**
1. రాజ్యాంగ సవరణ బిల్లులు
2. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ బిల్లులు
3. ఆస్తులను జాతీయం చేయు బిల్లులు
4. పైవన్నీ

**94. రాజ్యాంగ యంత్రాంగం ఎప్పుడు వైఫల్యం చెందుతుంది?**
1. శాంతి భద్రతలు క్షీణించినపుడు
2. 365 అధికరణ ప్రకారం కేంద్రం యొక్క ఆదేశాల్ని రాష్ట్రాలు పాటించకపోయినపుడు
3. రాష్ట్ర ప్రభుత్వాలు తరచూ పడిపోవడం
4. పై అన్ని సందర్భాలలో

**95. పార్లమెంట్ సభ్యుడి విషయంలో పార్టీ ఫిరా యింపు మీద అనర్హత ఏ సందర్భంలో వర్తించదు?**
1. అతను ఎన్నికైన అసలు రాజకీయ పార్టీ ఇతర పార్టీలో విలీనం అయినపుడు
2. రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని అతను స్వచ్ఛందంగా వదులుకున్నపుడు
3. రాజకీయ పార్టీ ఆదేశానికి వ్యతిరేకంగా సభలో ఓటింగ్‌కు గైర్హాజరవటం
4. సభలోని నామినేటెడ్ సభ్యుడు ఆరు నెలల తరువాత రాజకీయ పార్టీలో చేరడం.

**96. ఈ క్రింది వాటిలో ఏది రాజ్యాంగంలో ప్రత్యేకించి ప్రస్తావించబడలేదు. కాని నియమంగా ఆచరించడం జరుగుతున్నది?**
1. ప్రధానమంత్రి దిగువ సభలో తనకు అనుకూల మద్దతును కోల్పోయినపుడు రాజీనామా చేయాల్సి ఉంటుంది.
2. ఆర్థిక మంత్రి, దిగువ సభకు చెందిన వారై ఉంటారు.
3. భారతదేశ అన్ని ప్రాంతాల ప్రాతినిధ్యాన్ని మంత్రి మండలిలో చూడవచ్చు
4. రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి వరుసగా పదవి నుండి తప్పుకుంటే అది వారి పదవి కాలానికి ముందే లోక్‌సభ స్పీకర్, రాష్ట్రపతిగా బాధ్యతలు చేపడతాడు.

**97. క్రింది వాటిలో ఏది పార్లమెంట్ సభ్యులకు లాంచన ప్రాయంగా నిర్దేశించిన అవకాశము కాదు?**
1. ప్రశ్నోత్తరముల సమయం
2. అర్ధగంట చర్చ సమయం
3. శూన్య సమయం
4. కొద్దిపాటి చర్చ సమయం

**98. ఈ క్రింది ఏ పార్లమెంటరీ సంఘానికి తప్పనిసరిగా అధికార పార్టీ సభ్యున్ని ఛైర్మన్‌గా నియమిస్తారు?**
1. అంచనాల సంఘం
2. పబ్లిక్ అకౌంట్ సంఘం
3. ప్రభుత్వరంగ సంస్థల సంఘం
4. సభా వ్యవహారాల సంఘం

**99. ఈ క్రింది ఇవ్వబడిన వాటిని అవి ఏర్పాటు చేయబడిన సం.ల ఆధారంగా జతపరుచుము.**

| గ్రూపు-1 | గ్రూపు-2 |
|---|---|
| ఎ. 1953 | 1. ప్రభుత్వరంగ సంస్థల కమిటీ |
| బి. 1954 | 2. జీరో అవర్ |
| సి. 1962 | 3. స్వల్పకాల వ్యవధి చర్చ |
| డి. 1964 | 4. జాగురత పిలుపు నోటీసు |

కోడ్‌లు :
1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-3, బి-4, సి-2, డి-1
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-2, బి-1, సి-4, డి-3

**100. బడ్జెట్‌కు చట్టబద్ధత కల్పించే దశలను సరైన క్రమములో అమర్చుము.**
ఎ. ఆర్థిక బిల్లు
బి. శాసనసభలో ప్రవేశపెట్టడం
సి. సాధారణ చర్చ
డి. అప్రోప్రియేషన్ బిల్లు
ఇ. గ్రాంట్ కొరకు డిమాండ్లపై ఎన్నికలు
కోడ్‌లు :
1. ఎ, బి,సి,డి,ఇ 2. డి,బి,ఎ,ఇ,సి
3. బి,సి,ఇ,డి,ఎ 4. ఇ,డి,బి,సి,ఎ

**101. జతపరచండి.**
ఎ. ఫ్లోర్ క్రాసింగ్ 1. ప్రతిపక్ష పార్టీ సభ్యులు అధికార పార్టీ /పక్షంలోకి మారడం.
బి. కార్పెట్ క్రాసింగ్ 2. అధికారపక్షంలోని సభ్యుడు ప్రతిపక్ష పార్టీలోకి మారటం.
సి. క్రాసింగ్ 3. ప్రతిపక్ష పార్టీలోని సభ్యుడు మరొక ప్రతిపక్ష పార్టీలోకి మారడం.
డి. కార్పెట్ బెగ్గార్ 4. ఒక స్థానికేతర అభ్యర్థి, స్థానిక అభ్యర్థిపై ఎన్నికల్లో పోటీచేసి గెలవడం.
కోడ్ :
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-2,బి-3,సి-4,డి-1
3. ఎ-2,బి-4,సి-1,డి-3
4. ఎ-4,బి-1,సి-3,డి-2

**102. క్రింది వాటిని జతపరుచుము.**

| రాజ్యాంగ ప్రకరణలు | సంబంధిత అంశాలు |
|---|---|
| ఎ. ప్రకరణ 156 | 1. గవర్నర్ కార్యనిర్వాహణ అధికారం |
| బి. ప్రకరణ 154 | 2. గవర్నర్ పదవీకాలము |
| సి. ప్రకరణ 153 | 3. గవర్నర్ నియామకం |
| డి. ప్రకరణ 155 | 4. గవర్నర్ కార్యాలయం |

కోడ్‌లు :
1. ఎ-2,బి-1,సి-4,డి-3
2. ఎ-1,బి-2,సి-3,డి-4
3. ఎ-3,బి-4,సి-1,డి-2
4. ఎ-4,బి-3,సి-2,డి-1

**103. రాజ్యాంగ సవరణ చట్టాలు న్యాయ సమీక్ష పరిధిలోకి వస్తాయి అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చింది?**
1. గోలక్‌నాథ్ వర్సెస్ పంజాబ్ రాష్ట్రం కేసు-1967
2. చంపకం దొరైరాజన్ వర్సెస్ మద్రాసు రాష్ట్రం కేసు - 1951
3. ఇందిరాసహాని వర్సెస్ యుఓఐ - 1993
4. నాగరాజు వర్సెస్ యుఓఐ - 2006

**104. క్రింది వాటిలో ఏది సరైన జత?**
1. జర్మనీ దిగువ సభ : సెజ్మ్
2. రష్యా శాసనసభ: సుప్రీం సోవియట్
3. బ్రిటన్ ఎగువసభ : ప్రభువుల సభ
4. పైవన్నీ

**105. క్రింది వాటిలో ఏ దేశ ఎగువసభ అత్యంత శక్తివంతమైన సభగా పేరు పొందినది?**
1. అమెరికా (సెనెట్)
2. ఇంగ్లాండ్ (ప్రభువుల సభ)
3. ఇండియా (రాజ్యసభ)
4. జర్మని (బుండెస్రాట్)

**106. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రభుత్వ చట్టాలను, రికార్డులను, న్యాయపరమైన చర్యలను భారతదేశమంతా గౌరవించాలని పేర్కొన్న రాజ్యాంగ అధికరణ?**
1. అధికరణ 252 2. అధికరణ 261
3. అధికరణ 169 4. అధికరణ 355

**107. రాష్ట్రపతి పదవి నుండి తొలగించుటకు ఏ విధంగానైతే పార్లమెంటుకు అధికారం ఉంటుందో రాష్ట్రాలలోని గవర్నర్లను రాజ్యాంగ ధిక్కరణకు పాల్పడినపుడు రాష్ట్ర శాసనసభ 2/3వంతు మెజార్టీతో గవర్నర్లను తొలగించే అధికారాన్ని కల్పించాలని సిఫారసు చేసిన కమిషన్?**
1. రాజ్యాంగ పునః సమీక్ష కమిషన్
2. సర్కారియా కమిషన్
3. పూంఛీ కమిషన్



4. పరిపాలనా సంస్కరణల కమిషన్

**108. రాజ్యసభకు రాష్ట్రపతి నియమించే 12మంది సభ్యుల నియామక పద్ధతిని రద్దు చేయాలని సూచించినది?**
1. రాజమన్నార్ కమిటీ
2. దినేష్ గోస్వామి కమిటీ
3. పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వ తీర్మానం
4. ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం

**109. వ్యక్తి నిర్భంధ చట్టబద్ధతకు సవాలు ఎదురైనపుడు?**
1. రిట్ ఆఫ్ సెర్షియోరరీ దాఖలు చేయబడుతుంది.
2. రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్ దాఖలు చేయబడుతుంది.
3. రిట్ ఆఫ్ మాండమస్ దాఖలు చేయబడుతుంది.
4. రిట్ ఆఫ్ కోవారంట్ దాఖలు చేయబడుతుంది.

**110. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల ద్రవ్యలోటును పూడ్చుటకు రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించి సహాయక నిధులను మంజూరు చేస్తుందని తెలుపుతున్న రాజ్యాంగ నిబంధన?**
1. 255వ నిబంధన
2. 275వ నిబంధన
3. 293వ నిబంధన
4. 280వ నిబంధన

**111. ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో, ఏ నిబంధనలలో పేర్కొనటం జరిగింది?**
1. రెండవ భాగంలో 12 నుండి 35వ నిబంధన మేరకు
2. మొదటి భాగంలో 5 నుండి 11వ నిబంధన వరకు
3. మూడవభాగంలో 12 నుండి 35వ నిబంధన వరకు
4. నాల్గవ భాగంలో 36 నుండి 51వ నిబంధన వరకు.

**112. ప్రాథమిక హక్కులను పౌరులు వదులుకోవడాన్ని న్యాయస్థానం అనుమతించదు. ఈ ప్రక్రియను న్యాయపరిభాషలో ఏమంటారు?**
1. డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
2. డాక్ట్రిన్ ఆఫ్ వేవర్ 3. డాక్ట్రిన్ ఆఫ్ సెవెరబిలిటి
4. డాక్ట్రిన్ ఆఫ్ కలర్‌బుల్ లెజిస్లేషన్

**113. ఆదేశక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారియై తప్పనిసరిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించినది క్రింది వారిలో ఎవరు?**
1. మహాత్మాగాంధీ 2. బి.ఆర్. అంబేద్కర్
3. రవీంద్రనాథ్ ఠాగూర్
4. జవహర్‌లాల్ నెహ్రూ

**114. క్రింది వారిలో ప్రాథమిక విధులు కేవలం అలంకార ప్రాయమైనవి మాత్రమే అని వ్యాఖ్యానించిన వారు ఎవరు?**
1. కె.సి.వేర్ 2. ఐవర్ జెన్నింగ్స్
3. కె.పి. ముఖర్జీ 4. కె.జి. బాలకృష్ణన్

**115. క్రింది వాటిలో 'రిట్'కు సంబంధించి సరైనది ఏది?**
1. ఇది తప్పనిసరిగా పాటించవలసిన కోర్టు ఆదేశం
2. ప్రాథమిక హక్కుల అమలు నిమిత్తం సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు వీటిని జారీ చేయవచ్చు.
3. రిట్‌లు 5 రకాలు 4. పైవన్నీ సరైనవే.

**116. భారత సుప్రీంకోర్టులో తొలి మహిళా న్యాయమూర్తిగా పనిచేసిన వారు ఎవరు?**
1. ఫాతిమా బీబీ 2. రోహిణి
3. వి.ఎస్. రమాదేవి 4. లీలాసేథ్

**117. క్రింది వాటిలో సరి అయినవి ఏవి?**
ఎ. సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రజాస్వామ్యంతో కూడిన సమసమాజ స్థాపనకు రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల కల్పనకు అత్యున్నత విలువలుగా ఆదేశిస్తుంది.
బి. సమసమాజ సామాజిక క్రమాన్ని స్థాపించడానికి, రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు అనే మూడు అంశాలు సామాజిక, ఆర్థిక, న్యాయ సాధన మార్గాన్ని సుగమం చేస్తాయి.
కోడ్ :
1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి మాత్రమే 4. ఏదీకాదు.

**118. క్రింది వాటిలో ఏది భారత సుప్రీంకోర్టు అప్పీలు అధికార పరిధి కాదు?**
1. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య జరిగే వివాదాలకు సంబంధించిన కేసు.
2. రాజ్యాంగ వివరణకు సంబంధించిన కేసు
3. ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని సివిల్ కేసులు
4. ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని క్రిమినల్ కేసులు

**119. క్రింది వాటిలో లా కమిషన్‌కు సంబంధించి సరైనది ఏది?**
1. చట్టేతర సలహా సంఘం
2. సాధారణంగా మూడు సంవత్సరాల కాలానికి నియమిస్తారు.
3. మొదటి లా కమిషన్ ఛైర్మన్ ఎం.సి. సెతల్వాడ్
4. పైవన్నీ

**120. క్రింది వారిలో భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ఎవరు?**
ఎ. అమర్జిత్ కౌర్ బి. బేగం బజాజ్ రసూల్
సి. హంసా జీవరాజ్ మెహతా
డి. కమలా ముఖర్జీ ఇ. రేణుకా రే
కోడ్ :
1. ఎ,బి,డి మరియు ఇ మాత్రమే
2. ఎ,సి మరియు డి మాత్రమే
3. బి,సి మరియు ఇ మాత్రమే
4. బి,సి,డి మరియు ఇ మాత్రమే

**121. క్రింది వారిలో ఎవరిని తొలగించే పద్ధతి భిన్నంగా ఉంటుంది?**
1. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
2. అటార్నీ జనరల్
3. కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్
4. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్

ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ ఫిబ్రవరి 23, 2025

# పేపర్-1 ఏపీ హిస్టరీ, పాలిటీ

## గ్రాండ్ టెస్ట్

**122. శాసనమండలికి సంబంధించి కింది వాటిని పరిగణించండి?**

ఎ. కౌన్సిల్ శాశ్వత సభ, మూడింట ఒక వంతు సభ్యులు రెండేళ్ళలో పదవీ విరమణ చేస్తారు.

బి. శాసనమండలి మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట ఒక వంతును స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.

సి. రాష్ట్రంలో నివసిస్తున్న మూడు సంవత్సరాల స్థాయి పట్టభద్రులతో కూడిన ఓటర్ల ద్వారా పన్నెండవ వంతు సభ్యులు ఎన్నుకోబడతారు.

కోడ్ :

1. ఎ,బి మరియు సి
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ మరియు సి మాత్రమే
4. బి మరియు సి మాత్రమే

**123. ఈ క్రింది వానిలో ఎవరు తమ పదవిలో అధికారాలు, విధుల నిర్వహణ, పనితీరుపై ఏ న్యాయస్థానానికి జవాబుదారీగా ఉందరు?**

ఎ. రాష్ట్రపతి బి. ప్రధానమంత్రి
సి. న్యాయశాఖ మంత్రి డి. రాష్ట్ర గవర్నర్

కోడ్ :

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. ఎ, బి మరియు డి మాత్రమే

**124. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించబడే వ్యక్తికి ఉండాల్సిన అర్హత క్రింది వాటిలో ఏది?**

1. ఎన్నికల నిర్వహణలో 10 సంవత్సరాల అనుభవం ఉండాలి.
2. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అర్హత ఉండాలి.
3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అర్హత ఉండాలి.
4. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదా ఉండాలి.

**125. క్రింది ఏ రాజ్యాంగ సవరణ ద్వారా హైకోర్టు న్యాయమూర్తుల వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచారు?**

1. 13వ రాజ్యాంగ సవరణ
2. 15వ రాజ్యాంగ సవరణ
3. 20వ రాజ్యాంగ సవరణ
4. 25వ రాజ్యాంగ సవరణ

**126. పంచాయితీల్లో స్త్రీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ఏ సంవత్సరంలో క్రింది ఏ రాజ్యాంగ బిల్లుకు పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది?**

1. 110వ సవరణ బిల్లు
2. 115వ సవరణ బిల్లు
3. 120వ సవరణ బిల్లు
4. 125వ సవరణ బిల్లు

**127. లా కమిషన్ తన 158వ సిఫార్సు మేరకు సేవించే మద్యం (పాటబుల్ ఆల్కహాల్) తయారీపై నియంత్రణ అధికారాలు క్రింది ఎవరికి బదలాయించే విధంగా పరిశ్రమలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం 1951లో మొదటి షెడ్యూల్‌లో సవరణకు 2015 సంవత్సరంలో కేంద్రమంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది?**

1. కేంద్రానికి 2. రాష్ట్రాలకు
3. కేంద్రపాలిత ప్రాంతాలకు
4. పైవన్నీ

**128. క్రింది ఏ చట్టం ప్రకారం ఒక సొసైటీగా భారత సంకేత భాషా పరిశోధన, శిక్షణా కేంద్రం (ఐ.ఎస్.ఎల్.ఆర్.టి.సి.) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం 22 సెప్టెంబరు 2015న ఆమోదం తెలిపింది?**

1. సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1860
2. సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1890
3. సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1960
4. సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1990

**129. ఈ క్రింది వాటిని పరిగణించండి?**

ఎ. సామాన్యులకు నష్టం కలిగించే విధంగా సంపద కేంద్రీకరణను నిరోధించడం.

బి. బాల్యం, యువతకు దోపిడీ నుండి రక్షణ

సి. పౌరులందరికీ తగిన జీవనోపాధి మార్గాలు

డి. సమాజపు భౌతిక వనరులకు సాధారణ శ్రేయస్సు కొరకు సక్రమంగా పంపిణీ చేయడం.

కోడ్ :

1. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు
2. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు
3. రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితా
4. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు

**130. 1952వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన సమాజ అభివృద్ధి పథకంలో భాగం కానిది ఏది?**

1. వ్యవసాయ కూలీల అభివృద్ధి
2. కమ్యూనికేషన్ల అభివృద్ధి
3. మహిళా సంక్షేమం
4. పారిశుద్ధ్యం.

**131. క్రింది ఏ కమిటీ సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (ఐఆర్‌డిపి)ని సూచించినది?**




1. దంత్‌వాలా కమిటీ 2. కృష్ణమాచారి కమిటీ
3. దండావతే కమిటీ 4. మోతీలాల్ కమిటీ

**132. క్రింది వాటిలో గ్రామ పంచాయితీలకు ఆదాయ వనరులు ఏవి?**

1. ప్రభుత్వ గ్రాంట్లు 2. స్థానిక పన్నులు
3. రాష్ట్రాల పన్నులలో వాటా
4. పైవన్నీ

**133. జిల్లా ప్రణాళికా కమిటీ అనునది ఒక :**

1. రాజ్యాంగపర సంస్థ 2. చట్టపరమైన సంస్థ
3. రాజ్యాంగేతర సంస్థ 4. సలహా సంస్థ

**134. స్థానిక స్వపరిపాలనా సంస్థలపై ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ సూచించిన అంశం క్రింది వాటిలో ఏది?**

1. న్యాయ పంచాయితీల ఏర్పాటు
2. గ్రామసభకు ప్రాధాన్యమివ్వాలి
3. ఎన్నికలకు సంబంధించిన వివాదాలను ట్రిబ్యునళ్ళు విచారించాలి.
4. పైవన్నీ

**135. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి. సరైనవి గుర్తించండి.**

ఎ. భారత రాజ్యాంగంలోని ప్రకరణ 356 ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించినది.

బి. ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సమయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల విభజనకు సంబంధించిన నిబంధనలను రాష్ట్రపతి నిలిపివేయవచ్చును.

కోడ్ :

1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. ఏదీకాదు

**136. ఒక పార్టీ ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే?**

1. ఒక రాష్ట్రంలో పోలై చెల్లుబాటైన ఓట్లలో 1/6 వంతు ఓట్లు పొందాలి.
2. 4% శాసనసభ స్థానాలు గెలుపొంది ఉండాలి.
3. ప్రతీ 25 లోక్‌సభ సీట్లకు 5 సీట్లను గెలుపొంది ఉండాలి.
4. పైవీన్న

**137. ఈ క్రింది వాక్యాలను పరిగణించండి?**

ఎ. రాజ్యాంగ బాధ్యతలను న్యాయంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి, గవర్నర్‌పై రాజ్యాంగం కల్పించని పదవులు, అధికారాలతో భారం వేయకూడదు.

బి. గవర్నర్‌ను విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్ చేయడం, తద్వారా అతనికి/ఆమెకు అధికారాలను అప్పగించడం చారిత్రాత్మకంగా కొంత ఔచిత్యాన్ని కలిగి ఉన్నప్పటికీ నేడు కాల, పరిస్థితుల మార్పులతో అది ఉనికి కోల్పోయింది.

పైన పేర్కొన్నవి క్రింది సిఫార్సులలో భాగం

1. జస్టిస్ ఎమ్.ఎమ్. పూంఛి కమిషన్
2. కొఠారి కమిషన్
3. నూతన విద్యా విధానం - 2020
4. నేషనల్ నాలెడ్జ్ కమిషన్

**138. క్రింది ఏ సంవత్సరంలో కాన్షీరాం బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారు?**

1. 1982 2. 1984
3. 1987 4. 1990

**139. భారతదేశంలో బ్లాక్-డే గా పరిగణించబడేది క్రింది వాటిలో ఏది?**

1. 6 డిసెంబరు, 1992
2. 10 జనవరి 1996
3. 2 జూన్, 2000
4. 2 సెప్టెంబర్, 2010

**140. రాజ్యాంగం ప్రకారం భారతదేశం ఒక లౌకిక రాజ్యమని క్రింది ఏ అంశాల ఆధారంగా సమర్థించవచ్చు?**

1. మతం విషయంలో ఆత్మ ప్రబోధానుసారంగా నడుచుకోవచ్చు
2. రాజ్యాంగ పరంగా దేశం ఏ మతానికీ ప్రత్యేక ప్రాధాన్యతనీయదు.
3. పై రెండూ
4. పైవేవీ కావు.

**141. నూతన రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలంటే ముందుగా క్రింది వారిలో ఎవరి అనుమతి అవసరం?**

1. లోక్‌సభ స్పీకర్ 2. రాజ్యసభ స్పీకర్
3. ప్రధానమంత్రి 4. రాష్ట్రపతి

**142. ఈ క్రింది ఏ చట్టం అది రూపొందించబడిన సంవత్సరానికి సంబంధించి సరిగా జతపరచబడలేదు?**

1. 2005- సమాచార హక్కు చట్టం
2. 2005 - ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజి చట్టం
3. 2009 - ఆర్‌టిఇ చట్టం
4. 2012 జాతీయ ఆహార భద్రతా చట్టం.

**143. క్రింది ఏ సంవత్సరంలో చేసిన చట్టం ఆధారంగా 2007 సంవత్సరంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏర్పాటు చేసారు?**

1. బాలల హక్కుల పరిరక్షణ చట్టం, 2005
2. బాలల హక్కుల పరిరక్షణ చట్టం, 1989
3. బాలల హక్కుల పరిరక్షణ చట్టం, 1995
4. పైవేవీ కావు.

**144. క్రింది వారిలో ఆదివాసీలకు గిరిజనులు అని పేరును సూచించినది ఎవరు?**

1. మహాత్మాగాంధీ 2. వల్లభాయ్ పటేల్
3. జవహర్‌లాల్ నెహ్రూ 4. బి.ఆర్. అంబేద్కర్

**145. మహిళా సాధికారతకు సంబంధించి జాతీయ విధానాన్ని రూపొందించిన సంవత్సరం ఏది?**

1. 2000 2. 2004
3. 2006 4. 2008

**146. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వతంత్ర అధికార పబ్లిక్ రికార్డ్ ఆఫీస్‌ల స్థాపన కోసం కింది వాటిలో ఏది సిఫార్సు చేసింది?**

1. గిరీష్ రామచంద్ర దేశ్‌పాండే వర్సెస్ కేంద్ర సమాచార కమిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు.
2. సుపరిపాలన పై నీతి ఆయోగ్ టాస్క్‌ఫోర్స్
3. రెండవ పరిపాలన సంస్కరణల కమిషన్
4. సమాచార హక్కుపై పార్లమెంటరీ జాయింట్ వర్కింగ్ గ్రూప్

**147. అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతుల సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ అధ్యక్షుడెవరు?**

1. భూరియా 2. పి.ఎల్. పూనియా
3. రాజేంద్రమల్ లోధా 4. రాజేంద్రసింగ్ సచార్

**148. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ బిరుదుల రద్దును తెలియజేస్తుంది?**

1. ఆర్టికల్ 15 2. ఆర్టికల్ 16
3. ఆర్టికల్ 17 4. ఆర్టికల్ 18

**149. ఎస్సీ, ఎస్టీ (వేధింపుల నిరోధక) చట్టం, 1989 అమలులోకి వచ్చిన తేదీ?**

1. 30 డిసెంబరు, 1990
2. 30 జనవరి 1990
3. 30 నవంబర్, 1990
4. 30 మార్చి 1990

**150. రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించే అధికారం క్రింది వారిలో ఎవరికి ఉంటుంది?**

1. లోకాయుక్త
2. న్యాయ పంచాయితీలు
3. లోక్ అదాలత్
4. చీఫ్ విజిలెన్స్ కమిషన్

**జవాబులు :**

1)2, 2)2, 3)2, 4)3, 5)1, 6)2, 7)3, 8)1, 9)1, 10)1, 11)1, 12)2, 13)1, 14)2, 15)3, 16)4, 17)1, 18)2, 19)1, 20)3, 21)1, 22)2, 23)4, 24)1, 25)1, 26)2, 27)1, 28)3, 29)4, 30)2, 31)2, 32)4, 33)1, 34)2, 35)4, 36)1, 37)1, 38)3, 39)4, 40)3, 41)1, 42)2, 43)4, 44)2, 45)3, 46)2, 47)1, 48)4, 49)1, 50)1, 51)1, 52)2, 53)4, 54)4, 55)2, 56)1, 57)3, 58)1, 59)2, 60)1, 61)2, 62)3, 63)2, 64)3, 65)2, 66)2, 67)4, 68)1, 69)2, 70)2, 71)4, 72)2, 73)3, 74)2, 75)3, 76)4, 77)4, 78)1, 79)4, 80)4, 81)4, 82)2, 83)2, 84)2, 85)2, 86)4, 87)2, 88)4, 89)2, 90)1, 91)2, 92)4, 93)4, 94)4, 95)1, 96)1, 97)3, 98)1, 99)2, 100)3, 101)1, 102)1, 103)1, 104)4, 105)1, 106)2, 107)3, 108)4, 109)2, 110),2 111)3, 112)2, 113)4, 114)3, 115)4, 116)1, 117)3, 118)1, 119)4, 120)3, 121)2, 122)1, 123)3, 124)4, 125)2, 126)1, 127)2, 128)1, 129)2, 130)1, 131)1, 132)4, 133)3, 134)4, 135)2, 136)4, 137)1, 138)2, 139)1, 140)3, 141)4, 142)4, 143)1, 144)4, 145)3, 146)3, 147)4, 148)4, 149)2, 150)1

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



